ఈ పరిస్థితుల్లోనే ఇక లాభం లేదనుకొని, ఎక్కడైనా పని చూసికొని వచ్చి పోచమ్మను పందును తీసికెళతానని చెప్పి ఒక రోజు బయలుదేరి వెళ్లాడు రాములు ఆ వెళ్లినవాడు ఇదిగో ఇప్పటి వరకు తిరిగి రాలేదు ఎక్కడున్నాడో తెలీదు- బ్రతికున్నాడో లేదో కూడా తెలీదు.

పోచమ్మ మాత్రం అప్పటి నుండి పందుకి మాత్రం గంజి కాసి పోస్తూ, తాను మాత్రం దుంపలు తిని బ్రతకసాగింది. "పందు" కిప్పుడు నాలుగేళ్లు. అన్ని కష్టాల్లో కూడా వాడికి ఏ లోపం రాకుండా పోచమ్మ పెంచింది అని చెప్పడానికి కారణం వాడింకా "పందు" లాగా ముద్దు రావడమే. కాని వారం క్రితం గంజి గింజలయిపోయాయట- ఇక తప్పదన్నట్లుగా వాడికి కూడా దుంపలు పెట్టడం మొదలు పెట్టింది- ఆ దుంప లతో తన ఆరోగ్యం పూర్తిగా పాడైపోయిందని తెలుసుకొన్న పోచమ్మ- వాటిని తింటే తన బిడ్డకూడా బ్రతకడని పెట్టడానికి భయపడుతూనే ఇక వేరే దారిలేక పెట్టింది. రాములు కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూసింది- కాని ఫలితం లేదు. నాలుగు రోజులనాడు దుంపల మూలంగా పందుకి వాంతులు విరోచనాలు అయ్యాయట. పోచమ్మ ఆందోళనకు అంతులేదు. పిచ్చి దైనట్లుగా పిల్లవాణ్ని చావెక్కడ తీసుకు పోతుందో అనుకొని గుండెల కదుముకొని అలాగే కూర్చొని ఏడ్చింది.

ఆ మరుసటిరోజే మనుషుల్ని కొనుక్కునే మనుషులు మరలా వచ్చారు. ఈ సారి వాళ్లతో ఒక స్త్రీ కూడా వచ్చింది. పని చేయగల వాళ్లు కనిపించక ఎవరినీ బేరం చేసుకోకుండానే తిరిగి వెళ్లిపోబోతుంటే సుడిగాలిలా వచ్చింది పోచమ్మ పండు నెత్తుకొని. ఆ స్త్రీ కాళ్లని చుట్టేసి.

"అమ్మా! వీడు నా ఒక్కగానొక్క కొడుకమ్మా! వీళ్ల నాన్న పని చూసుకొని వస్తానని చెప్పి ఆర్నెల్లయినా ఇంత వరకు రాలేదమ్మా. వస్తాడని నమ్మకం కూడా లేదమ్మా. వీడికి మాత్రం గంజి పోసి, నేను దుంపలు తిని పెంచుకొన్నానమ్మా. నా ఆరోగ్యం పాడైంది. నేనిక బ్రతకనమ్మా. వీడి గంజి గింజలుకూడా అయిపోయి నాల్గు రోజులున్నాంది గత్యంతరం లేక దుంపలు పెడుతుంటే నిన్న వాంతులు విరోచనాలు అయ్యాయమ్మా. వీడిక్కడే ఉంటే చచిపోతాడమ్మా. నేను చచ్చినా ఫరవాలేదు. వీడు బ్రతకాలమ్మా. అందుకు బిడ్డ ఎడబాటుకైనా సిద్ధపడ్డానమ్మా. దయతో వీడిని తీసికెళ్లి బ్రతికించమ్మా నాకు డబ్బు లివ్వక్కర్లేదమ్మా" అని వలవలా ఏడుస్తుంటే కనికరం లేని ఆ భగవంతుణ్ని కసితీరా తిట్టుకొంటూ తామంతా ఏడ్చారు.

పాపం ఆ స్త్రీకి పిల్లలు లేరేమో కన్నీళ్లు నింపుకొని పండుని ఎత్తుకొని గుండెల కదుముకొంది. , అది చాలన్నట్లుగా, తానక్కడ ఉండలేనట్లుగా పోచమ్మ పరుగు పరుగున యింటిలోకెళ్లి తలుపు మూసుకొంది. పండు "అమ్మా, అమ్మా," అని ఏడ్చాడు. ఆ స్త్రీ "అమ్మ వస్తుంది బాబూ ఇదిగో ఇది తిను" అని చేతిలో ఏదో పెట్టగానే ఆత్రంగా అందుకొని పండు అమ్మను మరచి, ఏడుపు మానాడు. ఆకలి మహిమ మరి. జీపు వెళ్లిపోయింది. పండు వెళ్లిపోయాడు.

అదిగో అప్పుడు మొదలు పెట్టింది పోచమ్మ ఏడుపు తామెంత ఊరడించినా ఊరుకొనేది కాదు. ఎక్కడో చూసేది తన సర్వస్వం పోయినట్లుండేది. అలా రెండు రోజులున్న పోచమ్మ. మూడవ రోజు ఉదయం ఇదిగో ఇలా. మరణం తమను కదల్చడం ఎప్పుడో మానివేసింది. కాని పోచమ్మ మరణం మాత్రం.

కన్నబిడ్డ బ్రతకాలన్న తపన. బిడ్డ ఎడబాటుని భరించలేని మూగవేదన. ఈ రెంటి మధ్య నలిగిపోయిన పోచమ్మ తన బిడ్డ బ్రతుకుతాడన్న ఆనందంతో చచ్చిపోయిందో. బిడ్డ ఎడబాటుని భరించలేకే చచ్చిపోయిందో మాకు తెలియదు. కాని ఆకలి మాత్రం వీటన్నింటికి కారణమని తెలుసు.

"సరే చేసేదేముంది. పాడి కట్టండి" అన్నారెవరో —

[మహబూబ్ నగర్ జిల్లా, ఒరిస్సా రాష్ట్ర కరువు బాధితుల ఆకలి చావుల వార్తలు చదివిన తరువాత కలిగిన ప్రేరణ ఈ కథకు ఆధారం.]

***

# తత్త్వం

-వి. హిమరామ సుబ్రహ్మణ్యం
ఇంటర్, ప్రథమకక్ష్య

మింటిలో తళుక్కుమనే
మెరుపు జూచి మురిసేవు
ఇంటిలో మంటిప్రమిద
స్నేహ గుణం కనరా
ఏడీ నా దేవుడని
ఏడు కొండలెక్కేవు
గుండెలో ఆ ప్రభువు
కొలువున్నది ఎరుగరా !
అందని జాబిల్లికై
అబ్బులెత్తి చూచేవు
ఒడిలోని పసిపాప
బోసినవ్వు చూడరా !

# అమ్మ

**Seelam Chandra Sekhara Aazad**
**1st B.Com.,**

తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న సుధీర్‌కు మెలకువ వచ్చింది. టైమ్ చూద్దామని వాచీ కోసం కళ్ళుమూసుకొనే ఎయిర్ బ్యాగ్‌లో చెయ్యి పెట్టాడు. చేతికి సున్నివుండల ప్యాకెట్ తగిలింది. వెంటనే అమ్మ గుర్తుకు వచ్చింది. "అమ్మ" ఎంత కమ్మని మాట ! అరవయ్యో పడిలో వున్నా యింకా ఓపికగా ప్రేమతో కొడుకు కోసం కోడలి కోసం సున్ని వుండలు చేసింది. ఇంకా తనతో మూడో తరగతి పిల్లాడితో చెప్పినట్లు రైలు యెక్కేటపుడు, దిగేటప్పుడు జాగ్రత్త అంటూ చెపుతూనే వుంటుంది. అమ్మను గూర్చి అనురాగంతో సుధీర్ గుండె నిండుగా వుంది. అందుకే ఆ కవి ఎవరో ఊరికే అనలేదు, అంగడిలో దొరకనిది అమ్మవొక్కటే" అని అనుకున్నాడు.

అమ్మ అందరికన్నా ముందుగా గుర్తుకురావడం "శుభ" సూచికమని పించింది. తృప్తిగా కళ్ళుమూసుకొనే వాచీ తీసాడు. 4 గంటలయింది రాత్రి హాయిగా నిద్ర పట్టింది. కిటికీ లోంచి బయటకు చూచాడు. బయట వెన్నెల. రైలు కొండల మధ్యగా. అడవుల గుండా వెళ్తున్నది. కొంచెంసేపట్లో కనుమరుగవనున్న చందమామ, ఆ చెట్ల మధ్యగా దోబూచులాడుచున్నాడు. చంద్రుడ్ని చూడగానే తరుణి సుధీర్ మనసులో మెదిలింది.

కొంచెంగా కిటికీ రెక్క పైకి యెత్తాడు. అంతవరకూ లోనికి రావాలని తపన పడుచున్న చల్లగాలి రివ్వున దూసుకు వచ్చింది. సిగరెట్ వెలిగించి, సీటు కానుకొని కూర్చొని, కిటికీ పూర్తిగా పైకెత్తేసి బయటకి చూస్తున్నాడు సుధీర్. ఆహ్లాదకరమైన వాతావరణంలో అతని మనస్సు గుర్రంలా పరుగులు తీస్తున్నది.

తరుణికి సంబంధించిన ఎన్నోమధురానుభూతులు అతన్ని ముప్పిరిగొంటున్నాయి. పెద్ద బొట్టున్న చంద్రబింబంలోని వలపు. ఒక్కసారిగా తరుణి గడ్డం పైనున్న పుట్టుమచ్చను గుర్తుచేసింది. మళ్ళీ తామిరు పురా గడపిన తియ్యని అనుభవాన్ని నెమరు వేసుకో సాగాడు సుధీర్. ఇంతలో రెండు వ్రేళ్ళ మధ్య నున్న సిగరెట్ పారేసి చుట్టూ పరికించాడు.

ఎవరో ఒక పాతికేళ్ల యువకుడు తలుపు తీసుకొని మరీ బయటకు చూస్తున్నాడు. రైలు బాగా ఎత్తు మీదున్నదల్లే వుంది. క్రిందుగా లోయ కన్పిస్తున్నది. ఆ యువకుడెవరో తనకన్నా భావుకతలో పడిపోయాడల్లే వుంది, అనుకొని చిన్నగా నవ్వుకున్నాడు సుధీర్. మసక వెల్తురులో అతని రూపురేఖలు స్పష్టంగా కనబడటం లేదు.

ఉన్నట్లుండి ఒక్కసారిగా ఆ యువకుడు రైల్లోంచి దూకేశాడు.

అంతా సెకనులో జరిగిపోయింది. సుధీర్ ఒక్క పరుగున తలుపు దగ్గరకెళ్ళి క్రిందకు చూశాడు. ఏమీ కన్పించలేదు. పిచ్చిగా అరుస్తూ రైలునాపేందుకు గొలుసు పట్టుకొని దాదాపు వేళ్ళాడినంత పనిచేశాడు.

రైలు ఒక అరకిలోమీటరు దూరం వెళ్ళి ఆగింది. సుధీర్ కేకలకు పెట్టెలలోని జనం లేచారు. విషయం తెలుసుకున్న డ్రయివరూ గార్డూ, ఈ జనంతో కలిసి ఆ యువకుడు క్రిందకు దూకిన స్థలానికి చేరారు. తెలతెలవార వస్తున్నది.

అతని ప్రాణాలెప్పుడో అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆ దృశ్యం బీభత్సంగా వుంది. గార్డు వెతకగా, అతని చొక్కా జేబులో క్రిందటి రోజున అతను వెళ్ళివచ్చిన వుద్యోగం ఇంటర్వ్యూకార్డు దొరికింది దానితో పాటు "హిందూ" పత్రిక వాంటెడ్ కాలమ్స్ కటింగ్స్ వున్నాయి. వెల్లకిలాపడివున్న అతణ్ణి బోర్లా తిప్పి ప్యాంటు వెనక జేబు వెతికాడు గార్డు. ఆ యువకుడు దాచిపెట్టుకున్న వుత్తరం.

"ఇది 67వ ఇంటర్వ్యూ! ఇంటర్వ్యూకు బయలు దేరేముందు అమ్మ కంచంలో అన్నం వడ్డిస్తూ, ఏమిటో బాబు మన ఖర్మ. చెట్టంతకొడుకువి కాటికికాళ్ళు జాపుతున్న మా భారం మోయాల్సిన వాడివి, అంతా దురదృష్టం, ఇంకా మామీదే ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది" అంది.

అంతే! అన్నం తింటున్న పళ్ళెంలో వుమ్మేసి నట్లనిపించింది. అమ్మ కావాలని అనలేదు. అమ్మకు నామీద ఎంత ప్రేమో నాకు తెలుసు చివరకు ఆ రోజు కూడా చెల్లెల్ని శుభశకునమని ఎదురు పంపింది. ఆ దేవుని దయ ఉండాలిగానీ, ఈ ఉద్యోగం మాత్రం తప్పకుండా వస్తుందిరా! అని దీవించినట్లు అంది. రాకపోతే అన్న ప్రశ్న వేసుకునేందుకే నాకు భయమనిపించింది.

కానీ ఇంటర్వ్యూలో కథ మామూలే. అమ్మ అన్నం వడ్డిస్తూ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. నామీద నాకే అసహ్యంగా వుంది.

నిజమే! బహుశ నాలాంటి నిరుద్యోగ మానవులు తప్ప మరే ప్రాణీ ఇంతయెదిగి అంతకన్నా ఎదుగుతున్న అవసరాలను-ఆకలి భారాన్ని వృద్ధాప్యంలోవున్న కన్నవారిపై వేయరు.

నేను నాతల్లిదండ్రులను వుద్ధరించలేకుంటేపోనీ, కనీసం వారికి భారం కాకుండా వుండేచాలు. నాలాంటి అనామక, నిరుద్యోగి, లేకపోయినంతమాత్రాన ఈ భూమికి వచ్చిన లోటులేదు. ఈ ప్రపంచంలో నేనెవ్వరికీ అక్కర్లేదు నేను స్వప్నతో ఉద్యోగానంతరమే మన వివాహం అంటూ మూడేళ్ళుగా చెప్తున్నాను. పిచ్చి 'స్వప్న' ! తన పొట్టకూడా నింపుకోలేని వాడికి ప్రేమించే హక్కు మాత్రం యెక్కడిది !!

అందుకే, ఈ జీవితాన్ని అంతం చేసుకుంటున్నాను.

ఇదీ ఆ ఉత్తరం !

సుధీర్ కడుపులో యెవరో చెయ్యిపెట్టి దేవినట్లయ్యింది. గుండె బరువెక్కింది. వాతావరణం గంభీరంగా వుంది. 'నిరుద్యోగం!' ఆలోచనలు అటు మళ్ళాయి.

వడ్డించిన విస్తరిలాంటిది తనజీవితం అందుకే, అంతటి మనోహరమైన భావాలు. ఆ హాయిగొల్పే వాతావరణంలో తనను కమ్మేశాయి. అదే హాయి గొల్పే వాతావరణం ఆయువకునిలో మాత్రం ఇలాంటి స్పందన కల్పించలేకపోయింది. తన 'అమ్మ', అతని 'అమ్మ', తన 'తరుణి', అతని 'స్వప్న'-ఒకే బాంధవ్యం, అయినా తమ ఇరువురిలో విరుద్ధభావాలు !!

—0—

# కోరికలు

—M. SABITA
M. S. W.

ఆకయినా కదలని వేసవిలో
ఎండ దుర్భరమనిపిస్తుంది___
ఆగకుండా కురిసే వర్షర్తువులో
అబ్బబ్బ విసుగనిపిస్తుంది___
అంతకంతకూ ముదిరే చలికాలానికి
అంతమెప్పుడా అనిపిస్తుంది___
అనంతమయిన ప్రకృతి అందాలు
కాలం గడవగా విసుగొస్తాయి___
మనసు నొచ్చినా, మమత నొచ్చినా
మన శరీరంలో ఏ భాగం నొచ్చినా
దేనికదే బాధ అనిపిస్తుంది___
ఏ ఋతువూ పనికిరాదు
ఏ బాధా ఓపలేము
అందాన్ని ఆరాధించలేము
వ్యర్థమైన జీవితంలో
అనంతమైన కోరికలు !

# ఒప్పుకోని నిజం

బి. వి. పద్మరాజు
II B.Z.C.

ఆ రోజే కాలేజీ తెరచారేమో, వాతావరణం చాలా కోలాహలంగా ఉంది. అప్పుడే వికసించిన పద్మాల్లాగా నిర్మలంగా ఉన్నాయి- కొత్త విద్యార్థుల మనసులు.

మూడు క్లాసులు అయ్యాక ఇంటర్వెల్. కేంటీన్ లో టిఫిన్ చేస్తున్నాడు-విజయ్ ప్రక్కనే వచ్చి కూర్చున్నాడు-మరో విద్యార్థి. కాసేపటికి అతనే కల్పించుకొని "మీరు జూనియర్ ఇంటరా? ఐయామ్ అన్వేష్-సెకండ్ బి ఎస్.సి." అంటూ పరిచయం చేసుకున్నాడు.

తర్వాత "ఏ ఏ అవర్స్ జరిగాయి-ఈరోజు" అన్నాడు.

వినయంగా క్రమంలో చెప్పాడు విజయ్.

"ఓహో! ఇంగ్లీష్‌కి ఎవరొచ్చారు?"

'....... ......... ... ....'

"ఓహో! ఆ పిల్లి కళ్ళోడా? వాడికి సబ్జెక్టు లేదు. ఇంటి దగ్గర గైడ్స్ బట్టీ పట్టి క్లాసులో కార్చేస్తాడు. కేలిక్యులస్‌కి ఎవరొచ్చారు ?"

'. .... .......... ....'

.............. ........

"అమ్మో! పాపం-తినేశాడన్నమాట మిమ్మల్ని. ఏదో కొట్టేస్తాడు కానీ, అర్థం అవదు. సబ్జెక్ట్ అయితే ఉంది కానీ, లాంగ్వేజ్ అస్సల్లేదు. అన్నట్టు స్టాటిస్టిక్స్‌కి ఆ బోడిగుండేనా వచ్చింది?"

"ఊ"

"ఓ, తుప్పు జోకులు - B.C. నాటివి వేసి, నవ్వకపోతే ఏడుస్తాడండీ"

ఇంతలో బెల్ వినిపించడంతో "ఈ కాలేజీలో పెద్దంత బాగా చెప్పరండీ. ఒక్కడికీ వర్త్ లేదు. ఎప్పుడో B.C. నాడు బాగుండేదట." అంటూ వెళ్ళిపోయాడు.

క్లాసులో కూర్చున్నాడు విజయ్. అప్పుడు వచ్చిన లెక్చరర్ ఓ ముఖ్య విషయం చెప్పారు. అది సిలబస్‌కి సంబంధించినది కాకపోయినా, జీవితానికి చాలా అవసరమయినది. ఆయన ఆవేదనకు స్పందించిన విజయ్ ఆ రోజునుంచీ ఆ విషయాన్ని అక్షరాలా పాటించాడు.

X........X........X ......X

రెండు సంవత్సరాల తర్వాత........

సంప్లిమెంటరీ పరీక్ష ఫీజు కట్టడానికి క్యూలో నుంచున్న అన్వేష్‌కి, ప్రిన్సిపాల్‌గారి రూమ్ నుంచి వెయ్యి కేండిల్ బల్బులా వెలిగి పోతున్న మొహంతో బయటకు వస్తున్న విజయ్ కనిపించాడు.

"ప్రిన్సిపాల్‌గారు నీకు ఇంజనీరింగ్ సీటు వచ్చిందని చెపితే ఏమన్నార్రా" అంటున్న విజయ్ క్లాస్‌మేట్ మాటలూ వినిపించాయి-అన్వేష్‌కి.

తమ మొదటి పరిచయం, రెండు సంవత్సరాలుగా అదే అంశం మీద, అదే ధోరణిలో సాగిన తమ సంభాషణలూ కళ్ళ ముందు తిరిగాయి-విజయ్, అన్వేష్ లిద్దరికీ.

కానీ, అదేమీ పట్టించుకోనట్లుగా విజయ్-ఆరోజు ప్రతి వ్యక్తికీ 'కమిట్‌మెంట్' (చేసే పనియందు అంకిత భావం) ఉండాలని చెప్పి, తన విజయానికి కారణమయిన లెక్చరర్‌గారికి థాంక్స్ ఎలా చెప్పాలా- అని ఆలోచిస్తున్నాడు.

అన్వేష్ మాత్రం "తనకు బాగా చెప్పరు అనిపించిన లెక్చరర్స్ చెప్పిన పాఠాలే విజయ్‌కి ఎలా ఉపయోగపడ్డాయా" అనుకున్నాడు. 'ఏదో మతలబు చేసుంటాడులే' అని సరిపెట్టుకున్నాడు — 'మాస్టారి పాఠాలతోబాటు విద్యార్థి కృషి అవసరం' అన్న నిజాన్ని ఒప్పుకోకుండా.

# స్త్రీ

-ఐ. ప్రకాష్ III B.Com.,

మాతృమూర్తి! ప్రేమమయి!
నీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు
తియ్యని పలుకులకూ
కలం వ్రాతలకే పరిమితమయింది
కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకొని
జీవన ప్రయాణంలో కరిగి పోతున్నావు
నిన్ను నీవు అర్పించుకుంటున్నావు
ఓ స్త్రీ! నీవు మారే దెన్నడు ?
నీ ఉన్నతినే కాంచే దెన్నడు ?

# నా పద్య రచన

బి. అబ్రహాం లింకన్
బి. యస్సీ. తృతీయ

వచ్చాను ఇంటికి ఆనందముగా
తీసాను పెన్ను, కేపు అందంగా
లేదు ఇంకు పెన్ను నిండుగా
అనుకున్నాను మనసులో ధీమాగా
చాలు ఇది, రానేది పద్యమేగా

రాద్దామనుకున్నాను తేటగీతి
తోచలేదు రానేరీతి
మొదలు పెట్టాను ఆట వెలది
నీకు కుదురుతానా అంది అది
సీసమైనా రాయాలను కున్నాను
అదీ అంత తేలిక కాదని తెలుసుకున్నాను
ఎలాగో పూర్తి చేశాను వృత్తము
చూస్తే లేదు ప్రాస నియమము
రాశాను రెండు పాదముల కందము
బేసినే వచ్చింది జగణము

భరించలేక పోయానీ అవకాశమును
అందుకే చేశాను భీషణ ప్రతిజ్ఞను
ఎప్పుడూ రాయనని పద్యమును
కుదరనందుకు తిట్టాను ఛందస్సును
కోపంగా విసిరాను రానే పుస్తకమును.

# అస్థిపంజరం

పి. కేశవకుమార్ III B.Sc.
కె. జి. రాబిన్‌సన్ III B.Sc.

ఆ మెడికల్ కాలేజీలో ఓ బల్ల మీద షోకేసులో నున్న అస్థిపంజరాన్ని చూపిస్తూ ప్రొఫెసర్ వివిధాంగాలను వివరిస్తున్నాడు. అది అక్కడ ఎన్నో సంవత్సరాలనుండి ఉంటున్నది. ఎందరో విద్యార్థులు దాని సహాయంతో శరీర శాస్త్రాన్ని అభ్యసించారు. అందు పేరు సంపాదించుకొన్న డాక్టర్లకుకూడా ఆ అస్థికల విషయాల్లో ఆ అస్థిపంజరమే గుర్తుకు వచ్చేది. అది ఎప్పుడూ నవ్వుతున్నట్లు కనిపించేది. ఆ నవ్వుని అర్థం చేసికోవలసిన పని ఎవరికీ ఏర్పడ లేదు. ఆ వింత నవ్వులో ఏదో అజ్ఞాత సందేశం ఉంది.

ఆ అస్థిపంజరంలో పై మాంసమున్నప్పుడు అందులో జీవనశక్తి ఉన్నప్పటి రోజుల్లో అది గూడా ఆనందంగా మనుషుల మధ్య కలిపి ఉండేదేమో.

ఆ క్లాసు విద్యార్థుల్లో ఒక భావ చిత్రకారుడున్నాడు. అతను ఆ ప్రొఫెసర్ చెప్పే పాఠాల్లో అంతగా శ్రద్ధ చూపించటంలేదు. ఏవేవో స్వప్నలోకాల్లో విహరించేవాడు. మనిషి జీవితం చివరికి ఇంతే కదా మరేవేవో ఆ అస్థిపంజరం గూర్చి ఆలోచించేవాడు.

ప్రొఫెసర్ దాన్ని గురించి గొప్ప లెక్చరిస్తున్నప్పుడు గూడా ఆ భయంకర నవ్వును గమనిస్తూ మౌనంగా ఉండేవాడు. ఆ అస్థిపంజరము పైపే చూస్తున్నదని దానిలో దుఃఖ ఛాయలు దాగివున్నవని అతని భ్రమ.

ఆ అస్థిపంజరం ఏమి చెప్పదలచు కుందబ్బా అని దీర్ఘంగా ఆలోచిస్తూ రాత్రులు చాలావరకు నిద్ర పోయేవాడు కాదు.

ఫ్యాను గోలతోపాటు దాని గాలినుండి అస్థిపంజరం అరుపు వినిపిస్తున్నట్లున్నది. ఆ భయంకర ఒకరాత్రిలో పోయి తలుపు తీసాడు. అస్థిపంజరం లోనకొచ్చేసింది. అదిదప్పికతో ఎండిన తన నాలుకను బైటపెట్టినట్లుంది. ఆ: ఆమె ఏందుకేడుస్తున్నది? నువ్వు ఎవరవు? అన్నాడా యువకుడు.

అస్థిపంజరం అందుకు జవాబివ్వలేదు. ఏదో సన్నని శబ్దం వినబడింది. అందులోంచి 'మున్నీ' అని తన ముద్దుపేరు పిలుస్తున్నట్లుగా వినిపించింది.

నువ్వు నన్ను గుర్తుపట్టేవా? అని తిరిగి ప్రశ్నించాడు.

అప్పుడా అస్థిపంజరం పళ్లు బైట పెట్టి వికృతంగా ఉన్న అది భయంకరంగా, పైశాచికంగా ఏమీ లేదు.

ఆ మాంసంముద్దను చూపి ఏవైతే సౌందర్యాన యనాలని మోహిస్తామో అవేమీ లేని అస్థిపంజరం పై చూస్తుండగనే మాంసము ఆవరించింది. తల మీద వెంట్రుకలొచ్చాయి కళ్లు బైటకు పొడుచు కొచ్చాయి. సిగలో వాడిపోయిన ముళ్ల గోరింత పూలున్నాయి. ఆమె ఒక స్త్రీగా మారిపోయింది. నల్లని లావైన శరీరము. కానీ ఇప్పుడు గూడా ఆ శరీరం లోపల ఉన్న అస్థిపంజరము స్పష్టంగా కనిపిస్తున్నది.

ఆమె తను చిన్నప్పుడు తనింటిలో పని చేసే మనిషి. తనూ, తమ్ముడూ 'సుబ్బి' అని పిలుస్తుండే వాళ్లు. అతను కొంచెం కొంచెంగా ఆమె గురించి తెలిపి కొంటున్నాడు. మంచం మీదనుంచి లేవబోయే ప్రయత్నంలో నున్న ఆ ఒక్క క్షణంలోనే సుబ్బి అస్థిపంజరంగా మారిపోయి చూస్తుండగనే కిటికీలోంచి ఎగిరిపోయింది.

సెలవుల్లో ఇంటికి వెళ్లాడు. ఒకరోజు....

అమ్మా! ఇంతకు ముందు సుబ్బి మనింట్లో పని చేసిందా ? !

ఎవరూ.... ఆ....ఆ ... అది లక్షల్లో ఒకటి అటువంటి పనిమనిషిప్పుడు దొరకదురా చిన్నప్పుడు నిన్ను పెంచి ఆడించింది అదేరా. నేను బ్రతికున్నంత కాలం ఇక్కడే వుంటాను. చచ్చిపోతే ఇక్కడేమట్టి చెయ్యండి అనేది.

మరి ఎందుకు వెళ్లిపోయింది ?

ఒకసారెమో బాగా జ్వరం వచ్చింది. నాలుగైదు రోజులిక్కడే వుంది. తర్వాత వాళ్లింటికి పంపించి వేశాం. ఆ జబ్బు చేసినప్పుడు కూడా ఇక్కడే ఉంటానంది

మరి ఎందుకుండనివ్వలేదమ్మా?

మున్నీ నువ్వేమి మాట్లాడుతున్నావురా. అది పొరుగింటిది. తల్లిదండ్రులున్నారు వాళ్లు ముసలోళ్లు అయిపోయారు. రోజులు గడుస్తం కష్టమైపోయిందంట.

అహా !

ఏంచేద్దామురా అది చాలా మంచిది, నువ్వు డాక్టరు కావాలని దాని ఆశ. అమ్మగారూ మున్నీని డాక్టరుని చెయ్యండి అని ఏప్పుడూ అంటుండేది.

జ్వరం ముదిరింది వాళ్ల నాన్నొచ్చి తీసుకు వెళ్తునప్పుడు కూడా నిన్నొకసారి ముద్దుపెట్టు కుంటానంది. నేనే ఒప్పు కోలేదు.

ఎందుకని ?

దానిది హీన జాతిగదరా. అదిగాక జ్వరం.

నేను నీకు జన్మనిచ్చినా అదేనీకు తల్లి ఆ జ్వరంలో గూడా మున్నీ! మున్నీ! అని కలవరించేది. ఆమె లేకుండా నువ్వు ఒక్కక్షణంకూడా ఉండే వాడివి గాదు నిన్ను చూడకుండానే చచ్చిపోయింది.

ఒక్కసారి ఆ ముసలివాళ్లు గుర్తుకు వచ్చారు. అమ్మ చెప్పుకుపోతుంది. ఆ పేదవాళ్లకు అది ఒకే ఒక కూతురురా. ఆ కూతురు జీతంతోటే వాళ్ల జీవితాలు గడిచేవి. అది చచ్చి పోయిన తర్వాత శవదహనానికి కూడా వాళ్ల దగ్గర డబ్బులు లేవు. పదిరూపాయలకు ఆ ఆసుపత్రిలోనే ఆ శవాన్ని అమ్మేశారు. తర్వాత అది మెడికల్ కాలేజికి పంపించుంటారు.

మున్నీ ఒక్కసారిగా వణికిపోయాడు.

సుబ్బీ అనే ఆ శవం ఖరీదు పది రూపాయలు అని అంది అతని నీడ.

'మున్నీ నువ్వు చదివి డాక్టరువి కావాలి' అన్న ఆ సుబ్బి మనోభిలాష ఎదురు చూస్తుంది. ఆమె ఎక్కువ రోజులు తన పాలన కొరకే గడిపింది. ఇప్పుడు కూడా తను చదువు కోవటానికి ఉపయోగ పడుతోంది.

—O—

# ప్రశ్న

**టి. బాలకృష్ణారెడ్డి**
III B.Sc.

ఓ శుభోదయాన
అక్కడ ఉద్యాన వనంలో
వికసించిందొక పుష్పం
సుగంధభరితవాయువులతో
మత్తెక్కించింది తుమ్మెదలకు
ఇక్కడ ఫుట్‌పాత్‌పై
యోవన సామ్రాజ్యంలోకి
అడుగిడిందొక అభాగ్యయువతి
తుమ్మెదల ఝుంకారాలతో
పరవశించిందా పుష్పం
ఆకలి మంటల మధ్య
అలమటించింది ఈ ఎలజవ్వని
శరీర నైవేద్య సమర్పణతో
ఆర్ప గలిగింది జఠరాగ్నిని
ఆ పుష్పపారవశ్యానికి ఫలితం
ఓ మధుర ఫలం
ఈ పైశాచిక శరీర నైవేద్యానికి ఫలితం
అనాథ శిశు జననం

# సతీసహగమనం

శ్రీ పావులూరి శివనారాయణ,
లెక్చరర్ M.A., M.Sc.

చనిపోయిన భర్త చితిపై భార్య సజీవ దహనమగుటను సతీసహగమనం లేక సతి యగుట అంటున్నాము. ఈ దురాచారం స్త్రీ పురుష వివక్షతకూ పక్షపాతవైఖరికీ పట్టం కడుతుంది. రాక్షసత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ దురాచారం ఆసియామైనర్, గ్రీకు దేశం, కొన్ని ఐరోపా దేశాలలోని ఆదిమ జాతులలో ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. సతి ఆచారం వీరి నుండి భారత దేశంలో వ్యాప్తిచెందినదని చరిత్రకారుల అభిప్రాయం. క్రీస్తుకు పూర్వం నాల్గవ శతాబ్దినాటికి భారతభూమిలో సతి ఆచారం కలదని గ్రీకు చరిత్రకారులు ధ్రువపరచిరి.

అలెగ్జాండరుతో పాటు వచ్చిన అనిసిక్రుటస్ అను గ్రీకు చరిత్రకారుడు సతి అనే ఆచారం భారత దేశంలో క్షత్రియులలోనిదని వ్రాసెను. క్షత్రియులు యుద్ధభూమిలో మరణించినప్పుడు వారి భార్యలు పాతివ్రత్యమును కాపాడుకొనుటకు దుఃఖ పూరితమైన వైధవ్య జీవితము ననుభవించుట కంటె మరణమే మేలు అని యోచించి అగ్నిలోబడి ప్రాణములు వీడుచుండిరి. అంటి యోఛస్ తో ఖాత్రి యనురాజు యుద్ధముచేసి చనిపోయినప్పుడు అతని భార్య సహగమనం చేసెనని డయోరస్ అను గ్రీకు చరిత్రకారుడు వ్రాసెను. సిధియనుల నుండి భారతీయులు ఈ దురాచారాన్ని గైకొనినట్లు హెరిడోటస్ వ్రాతలవలన తెలియుచున్నది సిధియనులలో నొక తెగవారు నేటి రాజస్థాన్ రాష్ట్రంలో ఒకప్పుడు వలస వచ్చి స్థిరపడి రాజపుత్రులుగా ఖ్యాతి నొందిరని పాశ్చాత్య చరిత్రకారుల అభిప్రాయం.

బ్రహ్మపురాణం వ్యాస అంగిరసస్మృతులలో సతీసహగమన ప్రసక్తి ఉన్నది. మహాభారతంలో పాండురాజు భార్య మాద్రి సహగమనం చేసింది. కృష్ణుడు నిర్యాణం చెందినప్పుడు రుక్మిణి జాంబవతి మొదలగు భార్యలు చితిపై కెక్కి మరణించిరనీ, సత్యభామ మొదలగువారు హిమవత్పర్వతమునకేగి జీవిత శేషమును గడపినట్లు పురాణములనుండి తెలియనగును.

మరణించిన తమ భర్తను సహగమనం కారణంగా పరలోకంలో అతని భార్యలు పొందగలరనీ, అందువలన వారికి ముక్తి కలుగునను మూఢ విశ్వాసం స్త్రీలకు కలిగింపబడినది. క్రీస్తుకు పూర్వం 316వ, సంవత్సరంలో యూమెనెస్ గ్రీకు సైన్యంలో ఒక భారతీయ సైనికాధికారి యుద్ధంలో వధింపబడెను. అతని యిద్దరు భార్యలు సహగమనం చేయుటకు సిద్ధపడిరి. గ్రీకు సైనికులు సంతానవతియైన పెద్ద భార్యను సహగమనం చేయవలదని నివారించిరి. చిన్న భార్య సహగమన మొనర్చెను. పెద్ద భార్య కుపితయై జుట్టు విరియబోసికొని రోదించినది. తనకు నరకం ప్రాప్తించుననెడి మూఢవిశ్వాసమే యిందుకు కారణం.

రాజ్యాంగంలో నుడివిన జీవన హక్కులు ప్రాథమిక హక్కులు, మానవహక్కులు, స్త్రీ పురుషులందరికీ సమంగా వర్తిస్తున్నాయి. మనది మతవిరహిత లౌకిక ప్రజా స్వామిక దేశం. సతీసహగమనం నేటి నాగరిక ప్రపంచంలో ఎక్కడా గోచరించదు. రాజారామ మోహన రాయలు ప్రోత్సాహంతో 1929వ సంవత్సరంలో బెంటిక్ ప్రభువు గావించిన సతీసహగమన నిషేధ శాసనం యీ దురాచారానికి మన దేశంలో స్వస్తి పలికింది.

మానవతా దృష్టితో, హేతువాద దృక్పథంతో, మానవాభ్యుదయా కాంక్షతో సాంఘిక దురాచార నిర్మూలనకై, సంఘోద్ధరణకై పాటుపడిన సర్వతోముఖ సంఘ సంస్కరణ దీక్షాదక్షుడైన రామమోహనుని బాటయే యీ దురాచారాన్ని అంతం చేయుటకు ముఖ్యతరణో

పాయం. ఇటీవల రాజస్థాన్‌లో రూపకన్వర్ గావించిన సతీ దురాచారం వర్తమాన భారత దేశంలో స్త్రీ విద్యావ్యాప్తికి, ప్రజలలో సంస్కరణాత్మక దృక్పథం పెంపొందవలసిన అవసరాన్ని సూచిస్తుంది. భారతీయ సంస్కృతికి, వైదిక ధర్మానికి కళంకమైన సహగమన నిర్మూలనకై యిటీవల పార్లమెంటు రూపొందించిన సహగమన వ్యతిరేక చట్టం రాజకీయ కశ్మలానికి, కల్మషానికి గురి కాకుండా చూడవలసిన బాధ్యత భారత పౌరులందరిపైనా ఉంది.

మతాధిపతులూ, విజ్ఞులూ, ప్రాజ్ఞులూ, దార్శనికులూ ఏకకంఠంతో నిష్కర్షగా సహగమన దురాచారాన్ని నిరసించాలి. రాజ్యాంగంలో పొందుపరచబడిన మానవ విలువలు, సూచించబడిన అభ్యుదయ మార్గాలు, వక్కాణించబడిన ఆదేశసూత్రాలు సఫలీకృతం కావాలంటే మతమౌఢ్యాన్ని, మూఢనమ్మకాలను సమాజం నుండి పారద్రోలాలి. సహేతుక మతవిజ్ఞానాన్ని, మతసామరస్యాన్ని, హేతు దృష్టిని, తార్కిక వివేచనను, సత్యాహింసలను సంఘంలో వర్థిల్ల చేయాలి.

—: 0 :—

# వి ద్య

**డి. మల్లికార్జునరావు**
బి.యస్సీ (ద్వితీయ)

నిన్ను చూసిన మొదటి క్షణం,
నేనాశ్చర్య పోయానన్నది నిజం.
ఓనామాలు దిద్దిన తొలి క్షణం,
వణికింది నా చేతి కలం.

నీ ఆలయాన్ని చూచిన మొదటి క్షణం
నేను భయపడ్డానన్నది నిజం నిజం.
నీలో ఉన్నది అపారమైన ధనం,
అది తెలుసుకోలేనిది నా చిన్నతనం.

నేడు కాలంతో మారింది తరం,
దానితో పాటు మారింది నా అంతరం.
నీలో కొంత భాగాన్ని చేసుకున్నా
కైవసం,
అయినా తీరలేదు నా నీ దాహం.

అనుకున్నాను నిన్ను చేసుకోగలనని
సొంతం,
కానీ తెలుసుకున్నాను నీకు లేదు అంతం.
నీవు ........................ విద్య వి
నేను ........................ విద్యార్థి ని

# "కాలుష్యం"

**రామిరెడ్డి భవసం**
తృతీయ బి.యస్.సి.,

కాలుష్యం! కాలుష్యం! కాలుష్యం 4, 5 దశాబ్దాల క్రితం ఈ పదానికి అంతగా ప్రాముఖ్యతలేదు. ఈనాడు భూగ్రహమంతా కాలుష్యముతో చెలరేగిపోవుచున్నది. కారణము అదిఅంతా మన అసమర్థత. ఎందరో అమాయక ప్రజలు కాలుష్యము కోరల్లో ప్రాణాలు కోల్పోవుతున్నారు.

కాలుష్యాలలో మనము చెప్పుకోదగ్గ ముఖ్యమైనది వాతావరణ కాలుష్యం, నీటికాలుష్యం, ధ్వని కాలుష్యం, ఆహారపదార్థాలు రేడియో ధార్మికత మరియు రసాయనాల విషతత్వము.

పై వాటిలో ముఖ్యమైన రసాయనాల విషతత్వము రేడియో ధార్మికత గురించి తెలుసుకుందాం.

## రసాయనాల విషతత్వము

1950 లో ప్రపంచములో 7 మిలియనుల టన్నుల రసాయనాలు ఉత్పత్తిచేస్తే, 1970లో వీటి ఉత్పత్తి 60 మిలియనుల టన్నులకు పెరిగింది. ప్రస్తుత అంచనాల ప్రకారము 1986 వ సం॥నికి 300 మి॥కు చేరుకొన్నది అని అంచనా అయితే 1970 లో ఉత్పత్తి అయిన రసాయనాలలో 20 మిలి॥ల టన్నులు వాతావరణములో కలిసిపోయినవి. ఇలా రసాయనాల ఉత్పత్తి పెరుగుతూ పోతుంటే వాతావరణములోనికిచేరే రసాయనాల శాతం కూడ పెరిగి కాలుష్య సమస్య పెరిగిపోతూ ఉంటుందన్నమాట.

"బెంజోపైరిన్ (Benzo Pyrine) వినైల్ క్లోరైడ్" (Vinyl Chloride) "బెటనాసైల్" (Betanacyle), "ఎమీన్" (Amine) వంటి రసాయనాలు వాతావరణములో కలిసిపోతే "కాన్సర్" (Cancer) వ్యాధిని వ్యాపింపచేస్తాయి. 'యాస్‌బెస్టాస్' వంటి పదార్థాలు కాన్సరుకు మూలబీజాన్ని వేస్తాయి.

జుట్టుకు రంగు వేసుకొనేవారు జుట్టు నల్లగా కన్పిస్తున్నదని ఆశతోవాడే రసాయన పదార్థాలు (Chemicals) కూడ అతి భయంకరమైన రసాయనాలే. ఇవి పరిసరాలకు కాలుష్యాన్ని అంటకట్టడంతో ఆగక రంగు వేసుకున్నవారికికూడ కాన్సరువ్యాధి వచ్చే అవకాశము ఉన్నది.

కలరా ఉండలు (Naphthalene) ను 'పారా డైక్లోరోబెంజీన్' అనే క్రిమిసంహారకాలను దుస్తులను పాడైపోకుండా వాడతాము. అయితే ఎర్ర కణాలు తక్కువగాయున్నవారు కలరాఉండలమధ్యన యున్న దుస్తులు ధరిస్తే "ఎనిమియా" (Anemia) వ్యాధికి గురి అవకాశము యున్నది. బొద్దింకలు, చీమలు, ఈగలు, ఇంట్లో విచ్చలవిడిగా తిరుగుతూయుంటే అందుకు విరుగుడుగా "డైక్లోరోబెంజీన్" వంటి క్రిమి సంహారాలను కొన్ని చల్లుతాము. అయితే ఈ కీటకాలు చనిపోవడముతోపాటు (Dichloro Banzene)వాయువులు ఇంటినిండా ఆవరించి కాలేయము పాడైపోవడము. స్త్రీలకు ఋతుక్రమములో మార్పులు జరగడము సంభవిస్తుంది.

సిగరెట్ కాల్చేవారు ఎంతో ఆనందముగా పొగని గాలిలోకి వదులుతూ, తోటివారికి కాలుష్యమును పంచిపెట్టడముతో పోటీ పడుతున్నారు. అంటే వారు సిగరెట్ కాలుస్తూ తమ ఆరోగ్యమును పాడుచేసుకొనే పాటు ఇతరులకుకూడా హానిచేయుచున్నారన్నమాట.

ఈ మధ్య చాలామంది మత్తుపదారాలకులోనై తమ భావి జీవిత కాలాన్ని వృధా చేసుకుంటున్నారని ఈనాడు కన్పిస్తున్నది. ఈ మతుపదార్థాలు ఎక్కువగా ఇతర దేశాలలో లభ్యమవుతున్నాయి. కాని మన India లో కొంతమంది తమ సొంత లాభార్జితంకోసం

మత్తుపదార్థాల మొక్కలను పెంచుతూ, నేటియువకులు కూడ వాటికి బానిసలు అయ్యేటట్టు చేస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటివిషయాలపై కఠినచర్యలు తీసుకోవాలి.

ప్లాస్టిక్ వాడకం ఈనాడు విపరీతముగా పెరిగిపోతున్నాయి. కొందరు ప్లాస్టిక్ డబ్బాలలో పచ్చళ్ళు పెడుతుంటారు. ఇదిచాలా హానికరం. ఎందుకంటే (Plastic) ప్లాస్టిక్ డబ్బాలను తయారుచేయునపుడు నాసిరకం రసాయనాలు వీటిలో కలియుట వలన, ఆ డబ్బాలలో దాచివున్న పచ్చళ్ళుతిని చాలమంది చనిపోవుచున్నారు.

సౌందర్య సాధనాలుకూడ కాలుష్యాన్ని, అనారోగ్యాన్ని ప్రజలకు అందజేయడములో పోటీపడుతున్నాయి. మనం సాధ్యమైనంతవరకు "కాస్మోటిక్స్" (Powders &creams) వాడటము ఆపి వెన్న, మీగడ వంటి సహజ సౌందర్యాలను వాడడము మంచిది.

నైలాన్ పాలిస్టరు వంటి బట్టలు కృత్రిమంగా ప్రయోగాలతో రసాయనాల సహాయముతో తయారు చేయుదురని మనకు తెలుసు. ముఖ్యముగా "పెథాస్నైటుల్ని" కలిగియున్న దుస్తులను ధరిస్తే అనేక వ్యాధులు రావడమునకు అవకాశముంది. ఇటువంటి యరసానాల పదార్థాల విషయములో తగినన్ని జాగ్రత్తలను తీసుకొన్ననాడే కాలుష్యంను నివారించవచ్చు.

## రేడియో ధార్మికత

1945వ సం॥లో అమెరికా, జపాన్ దేశములోని "హిరోషిమా, నాగసాకి" నగరాలమీద ఆటం బాంబు వేసి ఎంతోమంది ప్రజల ప్రాణాల్ని బలిగొన్న విషయం మనకు తెలిసినదే. ఇలా కావడమునకు కారణం రేడియో ధార్మిక పదార్థాలే. శక్తినిమలకొరత దృష్ట్యా కొన్ని దేశాలు అణుశక్తిని ఉపయోగించుకోవాలన్న ప్రయత్నముగో యున్నాయి. రేడియో ధార్మిక పదార్థాల సహాయముతో ఉద్భవించే అనేక శక్తి మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. రేడియో ధార్మిక కిరణాలు సోకగానే మనశరీరంలో జీవకణాలను నశింపజేస్తాయి వీటివల్ల చర్మం పాడైపోవడము, వ్యాధి నిరోధకశక్తి తగ్గడము, కాన్సరు రావడము etc వీటి ప్రభావమువల్ల సాధ్యపడుతుంది. అందువల్ల రేడియో ధార్మిక పదార్థాలు వాడే సంస్థలు అనేక జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక తరాలవారు వీటి ప్రభావాన్ని భరించవలసి ఉంటుంది. ఇటీవల జరిగిన చర్చలో అగ్రరాజ్యాల అధినేతలు అయిన "గోర్బచేవ్", "రీగన్" అణు ఆయుధాల నిర్మూలన అనే అంశము మీద సంతకాలు చేసారు. వీటివల్ల ప్రపంచశాంతి, పురోగాభివృద్ధి సాధిస్తాయన్న విషయము చెప్పడం అతిశయోక్తి కాదు.

ప్రకృతి అనేది మనకు ఒక వరము అని, ప్రతి ఒక్కరు గుర్తించి ప్రకృతిని పరిరక్షించుకుంటూ పోయిననాడే ఈ కాలుష్యాలు అనేది ఈ భూమిమీద ఉండనే యుండవు ప్రపంచములో అన్నిదేశాలు వీటి గురించి అనేక జాగ్రత్తలు తీసుకోవలిసిన అవసరం ఎంతయినాఉంది. సభలు సమావేశాలు జరిపి ప్రభుత్వాలు కాలుష్య విషయాలలో (ముఖ్యముగా ఫ్యాక్టరీలు) కఠిన మయిన చర్యలు తీసుకొన్ననాడే ఈ ప్రకృతి అనేది యుంటుంది. అందుకే ''Aworld Character for Nature Have Been Evolved'' అని పెద్దలు అన్నారు.

***

## ధర్మం

-ఎ. రమేష్
AP—33

తీపి రసం కోసం చెరకును చివరిబొట్టుకై
పిండి పిప్పిచేయు వ్యాపారి-

ఇచ్చేవాడి నుంచి వచ్చేవరకు పిండుటే
నేటి ధర్మం

# नयी पीढी का उत्तरदायित्व

ए॰ बदरी
सं॰ 317
बी॰ कॉम

हमारी सामाजिक समस्याओं में दहेज एक गंभीर समस्या है। आज हमारे देश में दहेज प्रथा ने बीभत्स रूप धारण कर लिया है। आये दिन हम यह समाचार सुनते रहे हैं कि "सास ने बहु को जला दिया", "पति ने अपनी पत्नी को मार डाला" आदि। इन समाचारों का प्रमुख कारण समाज में व्याप्त दहेज प्रथा ही है। इस प्रथा के इस प्रकार उग्र रूप धारण करने के क्या कारण हैं? इस मामले में पुरूषों और विशेषकर नवयुवकों का उत्तरदायित्व कहाँ तक है? आइये जरा हम इस पर गौर करें।

दहेज प्रथा को एक कुप्रथा का रूप देने में पुरूषों के अलावा स्त्रियों तथा समाज का भी हाथ रहा है। आज हमारे समाज के लिए यह प्रथा एक बडा अभिशाप बन गया है। इस प्रथा के विरूद्ध कानून बन जाने के बावजूद किसी न किसी रूप में यह प्रथा चली आ रही है। इस कुप्रथा की चँगुल से नयी पीढी को मुक्त करना हमारा फर्ज है। देश के सारे नवयुवकों को कमर कस कर आगे बढना है। शिक्षित नवयुवकों को इस प्रथा का खुले आम विरोध करना चाहिए। नवयुवतियों का भी यह कर्तव्य है कि वे इस कुप्रथा का विरोध करें।

मगर आज हमारे समाज में दहेज प्रथा के प्रचलन के पीछे नारी का भी हाथ वही परोक्ष रूप से दहेज प्रथा का समर्थन करती है। आज हमारे समाज़ में माताएँ अपने बेटों की शादी में दहेज लेना प्रतिष्ठा की बात समझती हैं। प्रतिष्ठा की इस भावना ने दहेज के रूप को बिगाड दिया। माता-पिता अपनी सम्पत्ति का हिस्सा बेटों के साथ बेटियों को नहीं देते हैं। अतः कुछ स्त्रियाँ भी इस प्रथा का समर्थन करती हैं। उनका इरादा है कि वे किसी न किसी रूप में सुखी जीवन बिताने के लिए धन-गहनें आदि प्राप्त करें। इस प्रकार इस समस्या के लिए स्त्रियाँ और पुरूष दोनों समान रूप से उत्तरदायी हैं। यदि कोई आदर्श पुरूष दहेज न लेने के लिए संकल्प करें तो लोग उसे घृणा की दृष्टि से देखने लगते हैं।

दूसरी ओर इसी कुप्रथा के कारण समाज में माता-पिता अपनी लडकियों को एक बोझ समझते हैं। बहुधा वे भले-बुरे की बात सोच ही नही सकते हैं। सरकार ने इस प्रथा के विरुद्ध कई कानून बनाये। परन्तु समाज के युवक-युवतियों की मदद के बिना इसका सफल होना असंभव है। सच बात तो यह है कि सर्वप्रथम स्त्रियों को ही कदम उठाना है। माताएँ अपने पुत्रों के लिए दहेज न लें। युवती को यह घोषित करना चाहिए कि जो बिना दहेज शादी करते हैं, वह उसी से शादी करने को तैयार है। क्योंकि दहेज के कारण ही वैवाहिक जीवन का सुख नहीं मिलता है। कन्या को योग्य वर नहीं मिलते और न ही युवक को योग्य वधु की प्राप्ति होती है।

अंत में युवकों के लिए मेरा संदेश है कि वे सिर्फ बातों से इस भीषण समस्या का समाधान नहीं कर सकते। इस नयी पीढी के युवक-युवतियों को एक साथ मिलकर समाज के कल्याण के लिए ठोस कदम उठाना चाहिए। सतत प्रयत्न से ही दहेज प्रथा के निर्मूलन में वे सफलता प्राप्त करेंगे और तभी भारत माता प्रसन्न होगी।

# चुटकुला

संजय संघी

एक दिन एक लडका अपने पिता से कहता है,

"डैडी, मैंने मम्मी से सौ रूपया माँगा,
तो मम्मी ने मुझे 50 पैसे दिये "

पिता : क्या करूँ बेटा, आज-कल का जमाना ही ऐसा है।
तू स्कूटर माँगेगा तो तुझे साइकिल मिलेगी,
साइकिल माँगेगा तो तुझे पैदल चलना पडेगा।

बेटा : डैडी, मैं समझ गया।

पिता : क्या समझा ?

बेटा : मैं अपनी शादी में दुल्हन के बदले अपनी सास माँगूँगा।

# राहें

करीब चार बजे शाम का समय था। मैं मेरिस स्टेला कॉलेज के पास पहुँचा ही था कि दुर्घटना-ग्रस्त हो गया। मेरी सांसो(स्वांसो) का तार झनझना उठा। दिल से दिल का और उसकी नजर का मेरी नजर से टकराव।

इसी दुर्घटना ने मुझे सोचने-विचारने को मजबूर कर दिया। कॉलेज की जिन्दगी भी अजीब जिन्दगी है। सुबह से शाम क्लास मे बैठे रहना और भाषण सुनते रहना। इस समय तो मस्ती मारना चाहिए।

बात उस समय की है जब हम लडके-लडकियाँ साथ पढते थे। मै आइ·ए· मे था। जब भी क्लास जाते थे, माला को देखे बिना मन ही न भरता था। क्या सुन्दरता थी उसकी - भोली-भली आखे, झूलता हुआ मैक्सी, ऊपर से लटकता नीला दुपट्टा - मानो ये दुपट्टा, दुपट्टा नही नीला आसमान और लटकते तारे हैं।

द्वितीय वर्ष का अंत निकट था। हमे परीक्षा की तैयारी करनी थी। ठीक इसी समय पिताजी इस दुनिया से विदा हो गये। तब मै डगमगा गया था। सोचा पढाई बन्द कर दूँ। लेकिन भाइयो का सहारा मिला और मै आई·ए· समाप्त करने मे सफल रहा। फिर भी मेरे सामने बहुत बडी चुनौती थी। एक ओर ये रग-भरी दुनिया बेबस मुझे अपनी ओर आकर्षित कर रही थी, तो दूसरी ओर एक साधू-सन्यासी का जीवन, याने एक येसु-समाजी का जीवन।

आज मैं अंतिम चरण में था। मेरे सामने दो रास्ते थे। एक समाज मे प्रवेश के लिए बी·ए· रोक देना था और रंग-भरी दुनिया को भूल जाना था चाहे दूसरी ओर समाज छोडकर रंग-भरी दुनिया मे प्रवेश कर जाना था।

मैं एक येसु-समाजी फादर को करीब से जानता था। वह एक विदेशी था। उसकी जिन्दगी भी अजीब थी। उसने अपना सब कुछ घर-परिवार, माँ-बाप, भाई-

बहन, सगे-संबधी, रिश्तेदार इत्यादि सब कुछ छोड दिया था और भारत जैसे गरीब देश में मिस्टर-इण्डिया बन गया था। उसका जीवन बिलकुल साधारण सा था। पहनना-ओढना, खाना-पिना सब कुछ साधारण था। लेकिन उसका जीवन सेवा-परायण का जीवन था। किसी भी समय सहायता के लिए पहुँचने पर "न" नहीं कहता था। दुःख की बात कि आज वे इस दुनिया मे नहीं रहे। उन्होने अपना सारा जीवन ही समाज की सेवा में सपर्पित कर दिया था। जिन्दगी के अंतिम सांस लेने तक उसने लोगों की सेवा की।

अगर उसने शादी की होती, तो शायद इतना कर पाना संभव नहीं था। चूँकि शादी के बन्धन में उसका जीवन शायद सिर्फ एक छोटा परिवार तक ही सीमित रह जाता अथवा पति-पत्नी के बीच ही सिमट कर रह जाता। मरने के बाद भी शायद कुछ ही लोग उनका क्रिया-रसम समाप्त कर देते। शायद, पत्नी, बाल-बच्चे और कुछ लोग उसके लिये ऑसू बहाते। लेकिन आज सारी दुनिया उसके लिये ऑसू बहा रही है। सारा संसार ही उसका परिवार बन गया है। अजीब थी उसकी जिन्दगी। महान पुरूष ठीक ही कहते हैं :-

"मरनो भले विदेश, जहाँ न अपना कोय।"

याने विदेश में मरना ही भला है जहाँ अपना कोई नहीं है। लेकिन फिर भी मरने पर सारा संसार ही अपना परिवार हो जाता हैं। सब लोग उसके हो जाते है, और वह सबका हो जाता है।

आज मुझे भी इसी महान व्यक्ति की जिन्दगी अपनी ओर आकर्षित कर रही है। लेकिन मैं नहीं जानता कि किस ओर मैं अपना कदम बढाऊँ। मेरा दोस्त रवि कहता है - छोडो यार साधु-सन्यासी का जीवन, यह येसु-समाजी फादर बनने का सपना। इससे क्या मिलेगा। तुम तो एक अच्छे खिलाडी हो। तुम्हे तो नौकरी मिल ही जाएगी। फिर नीरू से शादी कर लेना। तुम्हारे अन्य खिलाडियों को देखो, वे अच्छी नौकरी पर है। उन्हे तो अब सिर्फ बीबी की चिंन्ता है और कुछ नहीं। उसके जाने के बाद आज मुझसे कुछ अजीब ही सवाल करते जा रहा था। रवि असीमा का भी नाम ले मै पुनः दहेज पर सोचने को मजबूर था।

शायद दहेज के कारण ही पति-पत्नी का जीवन सुखमय नही हो पाता है। लोग तो पैसा या धन से शादी करते है। इसमे सच्चा प्यार नही पाया जाता है, जिससे पति-पत्नी अलग हो जाते है। खैर मेरा रास्ता अलग है और नीरू का अलग।

प्यार की पहचान तो तब होती है जब दो प्रेमी एक दूसरे से कुछ दिनो के

लिए अलग हो जाए, बिछड जाएँ। मै ने उसे खत लिखकर शुभ-कामनाएँ भेजी है। शायद उसे यह ग्राह्य होगा।

नीरू, तुम्हारा जीवन सफल हो, सदा आगे ही बढते जाओ। खुदा से दुआ करूंगा, जब जब तुम याद आओगे। सकट से तू मत डरना। नैया तुम्हारी आगे बढती रहे, खुदा ही तेरा सहारा बने, जब जब तुम पुकारोगे।

गर कभी याद तुझे आये, करना दुआ तू मेरे लिए,
मै न डगमगाऊँ राहो में, खो जाऊँ सदा मसीह सेवा में।

रह नहीं पाया मैं तेरे काबिल चूँकि मेरा दिल गुनाहों से भरा है। शायद मैं ने वफाई की है तुम से, न देकर साथ तेरी राहों में। खिला नहीं सका तेरे सपनों की कली और सजा भी न सका तेरी डोली। नीरू, हो सके तो मुझे क्षमा कर देना। तुम्हारा सोनू भी तुम्हें क्षमा कर देता है। रूक जाना मत तुम कही हार के, काँटो पे चल कर मिलेंगे साये बहार के। क्योकि जीवन एक चुनौती है। चलते ही जाना ही जिन्दगी है और रूक जाने का नाम ही मौत है। जो दिल का धनी है, वही सबसे बडा धनवान है। मनुष्य को क्या लाभ यदि वह सारा संसार ही अर्जित कर ले किन्तु अपनी आत्मा गवाँ दे।

जिस दुर्घटना ने मुझे तुमसे मिलाया था, उसी दुर्घटना ने मुझे आज सुन्दर मार्ग चुनने मे मदद की है। जिन्दगी के और भी हैं राहें। तुम सदा खुश रहना। खुदा तेरा साथ है। तू भी मेरे लिए खुदा से दुआ कर देना कि मेरा साधु-सन्यासी का जीवन सफल हो।

प्यार एवं शुभकामनाओं सहित,

तुम्हारा,

सोनू

- जेबी, बी॰ए॰
तृतीय वर्ष

# भटकता राही

अगुस्टिन एक्का
बी॰ए॰ ,द्वितीय वर्ष

मैं उदास जीवन राहों पर,
भटक रहा हूँ इधर-उधर,
काँटों वाली राहें हैं सम्मुख,
हाय मैं जाऊँ किधर।

बचपन में मैंने हर पल,
आनन्द लूटा कलियों से,
किन्तु दु:ख पडी आज बीच में मेरे
हाय, हो गया बिलकुल अकेला हूँ मै

अब विचलित मैं अकेला सागर में
जिसका न है कोई थाह,
थककर पड गया हूँ शिथिल,
हाय, हो गया बिलकुल बेसहारा हूँ मैं

फिर भी आशा का दीप जलाकर,
जीवन की गाडी चलाता पथ पर,
शायद मिटेगी अंधियारी एक दिन,
यही खुद को देता दिलासा हर दम

कल की तीव्र अभिलाषा में,
आज के हर पल को भोगता हूँ मैं,
जीवन की जीवित लाश उठाकर,
अपने किस्मत को हरपल कोसता हूँ मैं।

मुझ उदास विचलित राही को,
शायद यह जिन्दगी एक समझौता है,
जो मेरा जीने का है मुख्य आधार
क्या बना पाऊँगा उसे अपना मित्र एकलौता।

# कैसा प्यार

- जीनि तारा
बी. ए. द्वितीय

शनिवार का दिन, सुबह का समय, घर में प्राय: सब व्यस्त हो जाते हैं। पापा को ऑफिस जाने की मम्मी को नाश्ता बनाने की और मुझे कॉलेज जाने की जल्दी रहती है। लगता है सब एक दूसरे को पीछे छोड देने की होड में लगे हों। मेरी छोटी बहन अनु भी कॉलेज जाती है पर उसे शनिवार को छुट्टी रहती है। घर में बस वही बडे आराम से रहती है। कभी बेड में पडी रहेगी और कभी मम्मी के आग्रह करने पर नाश्ता बनाती है। आज खाने की टेबल पर अनु नजर न आई। मैंने मम्मी से पूछा कि अनु कहाँ है? मम्मी ने इतना बताया कि वह स्टेशन गई है। इतने सवेरे स्टेशन जाने की क्या जरूरत? मैंने मम्मी से कहा कि अनु हद से ज्यादा बढती जा रही है। उसके व्यवहार से लगता है कि वह समय से पहले ही जवान हो गई है। मम्मी हरदम अनु का पक्ष लेती रही। उसने आज भी यह कहते हुए टाल दिया कि बेटा वो अभी बच्ची है, जब सयानी हो जायेगी तो सब समझ जायेगी। मुझे सुनकर बहुत बुरा लगा। मम्मी पापा अपने कामों में इतने व्यस्त रहते हैं कि बच्चों की कोई खबर नहीं लेते। मैं बेचैनी से शाम होने की राह देखने लगा।

रात को खाने की मेज़ पर मम्मी एवं अनु बैठी मेरा इन्तजार कर रही थी। पापा कहीं बाहर गए हुए थे। अनु चुपचाप थी। जब किसी ने खाते समय बातें शुरू न की तो मैं ही पूछ बैठा -

"क्यों अनु, स्टेशन किसी सहेली को बिदाई देने गई थी क्या?"

"जी हाँ, मेरी क्लास मेट है, वो घर जा रही थी"

उसने छोटासा उत्तर दिया।

"क्या मैं पूछ सकता हूँ कि तू किस सहेली को सी ऑफ करने गई थी"

मैंने व्यंग से कहा।

"नीलू और उसका भाई राजू घर जा रहे थे, सो गई थी"

उसने संकोच से कहा क्योंकि नीलू के साथ राजू का होना दूसरी ओर संकेत करता है।

"मुझे तो लगता है, तू नीलू के कारण नहीं परन्तु राजू से मिलने के लिए गई थी। क्यों, सच है न "

"देखो न मम्मी, भैय्या क्या कह रहे हैं।" उसने मम्मी का साथ लेना चाहा।

"मम्मी को बीच में लाने की जरूरत नहीं अनु। मैं यह जानना चाहता हूँ कि राजू तेरा क्या लगता है। मैंने कई बार तुझे उसके साथ देखा है।"

अनु की नजरें झुक चुकी थी। उसे कुछ नहीं सूझ रहा था कि बातें कैसे शुरु करे। मुझे लगा कि वो कुछ कहना चाह रही है पर कह नही पा रही है। फिर साहस करके वह गिलास को हाथ से खोलते हुए कहने लगी - बीते साल मैंने राजू को रक्षा बन्धन के दिन राखी बान्धी थी। इसके बाद से हम सदा मिलते रहे। कभी पार्क में कभी सिनेमा घर में। राजू मुझसे प्यार करता है और मैं भी उससे प्यार करती हूँ। मुझे अपने पर भरोसा है। मैं उसके बिना जी नहीं सकती मम्मी। इतना कहकर वो मम्मी की गोद में सिर रखकर रोने लगी। मम्मी को कुछ नहीं सूझ रहा था कि अनु को गाली दे या प्यार करे। मम्मी उसे चुप करने लगी। मैं भी कुछ देर तक चुप रहने के बाद उसे समझाने लगा - "देखो अनु, राखी और प्यार एक साथ नहीं चल सकते। तुमने उसे भाई मानकर राखी बांधी थी। अब प्रेमी समझकर उससे प्यार करने लगी । तुम बहुत भोली हो। तुम्हें तो ये भी मालूम नहीं कि प्यार क्या होता है। देखो अनु! अभी तक कुछ नहीं बिगडा है। सोच समझकर आगे बढो। मैं तुम्हे रोकूंगा नहीं, हाँ इतना जरूर कहूँगा कि समय के साथ-साथ इन्सान के चेहरे बदल जाते हैं। पता नहीं, तेरा राजू भी कल बदल न जाय। उस समय तुम कहीं की न रहोगी। आज की खुशी के लिए कल को गोली मत मारो अनु। आज तो गुजर जायेगा रोज की तरह, पर कल आता रहेगा, न जाने कब तक .......".

"लेकिन राजू मुझे धोखा नहीं दे सकता"

"ठीक है अनु, चलो हम भी मान लेते हैं पर, तुम किस बात की गारंटी देकर कह रही हो कि वह तुझे छोड नहीं सकता। तुम यह सब भावनाओं में बहकर कह रही हो। जीवन को परखो। जीवन सच्चाई का नाम है। भावनाऐं जीवन में साथ नही देती - वहाँ तो वास्तविकता और सच्चाई होती है। तेरे सारे सपने, ख्वाब

अच्छे लगते हैं, पर पता नही सुबह होते ही ये सारे सपने दिन के उजाले में बिखर न जाय। कौन, कब, किसका साथ छोड देगा, कुछ पता नही चलता अनु।"

मम्मी टेबल छोडकर जा चुकी थी। अनु को भी। मैंने इतना कहकर सोने भेज दिया कि जो भी करना है, सोच समझ कर करना। मम्मी।पापा को कही इतना गहरा दु:ख न लगे कि इस बुढापे में वे यह सदमा सह न सके। अपनी कलाई पर नजर डाली तो बारह बज चुके थे। नींद बहुत दूर थी। दिल में बार-बार एक ही बात गूंज रही थी कि राखी का पर्व। जो भाई-बहन का त्योहार है, किस कदर गिर चुका है। पर्व के नाम पर प्रेम का नाटक खेला जा रहा है। राखी के धागे किसी की कलाई पर नहीं, दिल पर बांधे जा रहे हैं।

वाह रे समाज - देख तेरी दशा, इतना पवित्र त्यौहार बदनाम हो रहा है, तेरे ही लोगों द्वारा।

# चुनौती

जीवन की मुस्कान बनो तुम,
फूल खिला दो क्यारी-क्यारी,
नयी सफलता के सुमनों से
महके जीवन की फुलवारी।

प्रेरणा मन में संजोए
आँधियों में नाव खेना
चिराग बनकर जहाँन को
उसे तुम रोशनी देना।

चाँदनी जब जब आएगी
मेरी याद दिलाएगी,
यादों में भी चला करना
तुम जग को रोशनी देना।

पी. नेलसन
बी. ए. द्वितीय वर्ष

# महादेवी की महानता

पी॰ केशव कुमार
बी॰ एस॰ सी॰ - तृतीय वर्ष

हिन्दी साहित्य में श्रीमति महादेवी वर्मा का व्यक्तित्व अत्यन्त प्रेरणास्पद, प्रतिभाशाली और आकर्षक तथा गरिमामय है। गद्य और पद्य के लेखन में समान रूप में शीर्षस्थ स्थान पानेवाले रचनाकारों में महादेवी जी का नाम सर्वश्रेष्ठ है।

श्रीमति महादेवी का जन्म सन् 1907 में उत्तर प्रदेश के फारूखाबाद नगर में एक सुशिक्षित परिवार में हुआ था। उनकी प्रारंभिक शिक्षा इन्दौर और भागलपुर में हुई। बाल्यावस्था में ही उनका विवाह हुआ। लेकिन दुर्भाग्यवश अल्पायु में ही उन्होंने पति को खो दिया। उसके बाद उन्होंने अपना सारा समय पढाई में बिता दिया। प्रयाग विश्वविद्यालय में पढकर उन्होंने संस्कृत में एम॰ ए॰ की डिग्री प्राप्त कर ली।

महादेवी जी ने हमेशा राष्ट्रीय कार्मों में योगदान दिया। वे उत्तर प्रदेशीय सरकार द्वारा निर्वाचित विधान परिषद की सदस्या रहीं। भारत सरकार ने उनको पद्म-भूषण से अलंकृत किया। साहित्यिक प्रतिभा के कारण ही आपके "यामा" नामक काव्य-कृति को सन् 1983 में ज्ञानपीठ पुरस्कार प्रदान किया गया। "अतीत के चलचित्र व श्रृंखला की कडियाँ" आपकी गद्य की प्रमुख रचनाएँ हैं। प्रारंभ में महादेवी जी सूर, तुलसी और मीरा के भावुक पदों से प्रभावित होकर ब्रजभाषा में रचनाएँ करती थी। उसके बाद उन्होंने खडी बोली को अपनाया।

महादेवी छायावाद और रहस्यवाद की प्रमुख कवयित्री है। उनके काव्य में आशा, निराशा, मिलन, वियोग तथा प्राकृतिक बाधा स्पष्ट रूप से दिखाई पडती है। वह मानव जीवन की वेदना की गायिका है। करूणा ही उनकी चिरसंगिनी है। उनकी कल्पना में मधुरता, सरसता, पीडा, करूणा तथा वेदना का समिश्रण है, जैसे :-

मैं नीरभरी दुःख की बदली,
स्पंदन में चिर स्पंद बसा,
क्रंदन में आहत विश्व हँसा।

महादेवीजी की रचनाओं में अद्वैतवाद तथा बौद्ध दर्शन का स्पष्ट प्रभाव है, एक भावचित्र :-

तुम सो जाओ मैं गाऊँ,
मुझको सोते युग बीते,
तुझको यों लोरी गाते,
अब आओ मैं पलकों में
स्वप्नों की सेज बिछाऊँ।

छायावाद और रहस्यवाद दोनों का ही उन्होंने एक दूसरे का पर्याय माना है। उनका कहना है कि ज्ञान से जिस दार्शनिक शक्ति की प्राप्ति होती है, वह हृदय के माध्यम से अनुभव की जाती है और तब रहस्य-भाव की सृष्टि होती है।

महादेवी जी की शैली भावात्मक गति शैली है, वह सर्वत्र कोमलता और मधुरता लेती हुई आगे बढती है। भाषा में अनेक सारतत्व छिपे हुए हैं। प्राकृतिक सुन्दरता के वर्णन में अति क्लिष्ट संस्कृत शब्दों का प्रयोग करते हुए रसवर्षा साहित्यिक जीवनमें प्रदान करती रहती है। सन् 1987 के अक्तूबर से आप हमारे बीच में नहीं है लेकिन आपके गीत भावी कलाकारों का मार्गदर्शक है।

# शायरी

चाँद को मिले चाँदनी तो
सितारों को कौन पूछे?

भाई को मिली भाभी तो
बहन को कौन पूछे?

दिल बहलाने के लिए
कोई चीज चाहिए,

आप नहीं तो सही
आपकी तस्वीर चाहिए।

- संजय संघी

9A-95
95-96

~~8A-85~~
~~85-86~~

# मधु मुस्कान

के.व. सुब्रह्मण्यम

1) पिता : : बेटे, धूप में खडे-खडे क्या कर रहे हो?
बेटा : : पसीना सुखा रहा हूँ डैडी।

2) मेजबान : : क्या पीयेंगे, ठंडा या गरम।
मेहमान : : चाय बनने तक ठंडे से काम चला जायेगा।

3) एक शराबीः : यार, मैं हिन्दुस्तान का प्रधान-मंत्री बनूँगा।
दूसरा शराबीः : तू तो तब बनेगा जब मैं इस्तीफा दूँगा।

4) बालक : लालाजी, चार अण्डे दे दीजिये।
लालाजी : तूने क्या मुझे मुर्गी समझ रखा है।

5) माँ : बेटे, बडों से "जी" लगाकर बोला करते हैं।
थोडी देर बाद बेटा आकर बोला :-

माँ जी! गाय जी के बछडे जी ने आँगन जी में गोबर जी कर दिया।

6) अध्यापक : बच्चों, खजूर के पेड सबसे ज्यादा कहाँ पाये जाते हैं?
एक छात्र : सर, डालडा के डिब्बों पर।

7) पहला : मेरे बापू इतने अच्छे तैराकी थे कि एक बार गंगा में कूदे और दो घंटे बाद निकले।

दूसरे ने कहा: यार, मेरे बापू तो उनके भी गुरू निकले। एक साल पहले गंगाजी में कूदे और आज तक नहीं निकले।

